ప॥ రార మాయింటిదాక రఘు
వీర సుకుమార మ్రొక్కేరా॥

అ॥ రారా దశరథకుమారా నన్నేలు
కోరా తాళలేరా రామ॥

చ॥ ప్రొద్దున లేచి పుణ్యముతోడి
బుద్ధులు చెప్పి బ్రోతువుగాని
ముద్దుగాను నీ మోమును జూచుచు
వద్దనిలిచి వారము పూజించెద॥

2 కోరిన కోర్కులు కొనసాగకనే
నీరజనయన నీదారిని గని వే
సారితి గాని సాధుజనా వన-
స్వారి వెడలి సామి నేడైన॥

3 దిక్కులేదనుచు - తెలిసి నను బ్రోవ
గ్రక్కున రావు - కరుణను నీచే
జిక్కియున్న దేల - మరతురా
శ్రీ త్యాగరాజుని - భాగ్యమా॥